క్లుప్తంగా

ఓటరు స్లిప్పుల పంపిణీ

మాడుగుల రూరల్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఓటరు స్లిప్‌లు ఆదివారం పంపిణీ చేశారు. బూత్ స్థాయి అధికారులు(బీఎల్వో లు)గా ఉన్న గ్రామ సచివాలయ ఉద్యోగులు పోలింగ్ కేంద్రాలు వారీగా ఓటరు స్లిప్‌లు ఓటర్లుకు అందిస్తున్నారు. మండలంలో 69 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. బూత్‌లు వారీగా ఓటరు స్లిప్‌లు పది రోజులు నుంచి పంపిణీ చేస్తున్నారు.

వైద్య పరీక్షలు తప్పనిసరి



మందులు అందజేస్తున్న డాక్టర్ సాంబమూర్తి

అనకాపల్లి: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి వ్యక్తి వయస్సుతో సంబంధం లేకుండా వైద్యుల సూచనల ఏడాదికి రెండు సార్లు మేరకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎన్టీఆర్ వైద్యాలయం విశ్రాంతి వైద్యుడు డి.సాంబమూర్తి తెలిపారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య వేదికను 2016లో స్థాపించినట్టు చెప్పారు. ఈ వేదిక ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తూ పెద్ద ఎత్తన వైద్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు మీనేంద్ర కుమార్, వేదిక సభ్యులు, రోగులు పాల్గొన్నారు.

గంగాలమ్మతల్లి గుడి నిర్మాణానికి విరాళాలు



మూలపేటలోని గంగాలమ్మతల్లి గుడికి విరాళం అందజేస్తున్న భక్తులు

మునగపాక: మండలంలోని మూలపేటలో నిర్మిస్తున్న గంగాలమ్మ తల్లి ఆలయానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఆదివారం మునగపాకకు చెందిన ధర్మ జగన్నాథ రావు-అమృతగౌరీ దంపతులు రూ.5116, వెలగా ధర్మసూరి అప్పలనాయుడు-పద్మలత దంపతులు రూ.5116, గంగ సూరప్పారావు-కుమారి దంపతుల కుమారులు రమేష్,లీలా మహేష్‌లు రూ.11,111 నగదును విరాళంగా అందజేశారు.



నాడు టీడీపీ పాలనలో శిథిలావస్థలో కె.జె.పురం ఎంపీపీ పాఠశాల భవనం



నాడు - నేడులో కె.జె.పురం ఎంపీపీ పాఠశాల తరగతి వరండా



నాడు - నేడులో కె.జె.పురం ఎంపీపీ పాఠశాల భవనం

నాడు టీడీపీ పాలనలో: మూడు పర్యాయాలు సీఎంగా పని చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు ఏ ఒక్క గ్రామంలోనైనా పాఠశాల అభివృద్ధి చేశారా? పంచాయతీ కార్యాలయ భవనం నిర్మించారా? కనీసం మీ ఊరికి సరైన రోడ్డు వేశారా? పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు ఇచ్చారా? మీ ఇంటికొచ్చి వైద్య సేవలందించారా? వీటికోసం మీరె న్ని సార్లు అధికారులు, నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేయలేదు. ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే ఎన్ని తిప్పలు పడలేదు. కొత్త రేషన్ కార్డు కావాలంటే.. డీలరు సంతకం.. జన్మభూమి కమిటీ సంతకం.. చివరికి అధికారుల చేయి తడపనిదే పని కానిచ్చేవారు కాదు.

నేడు వైఎస్సార్‌సీపీ పాలనలో: అధికారుల చుట్టూ తిరగలేదు. కనీసం నాయకులకు విజ్ఞాపన పత్రం ఇవ్వలేదు. ఇప్పుడు మీ గ్రామంలోనే అధునాతన వసతులతో సచివాలయ సముదాయాలు నిర్మించారు. వీటి ద్వారా మండల కేంద్రాలకు వెళ్లకుండానే అన్ని సేవలు సులభతరంగా అందుతున్నాయి. నాడు - నేడు నిధులతో నిర్మితమైన పాఠశాలలు కార్పొరేట్‌ను తలపిస్తున్నాయి. పుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన విద్య.. అన్నీ ఉచితంగా లభిస్తున్నాయి. గ్రామాల్లో మట్టి రోడ్లు సైతం బీటీ, సీసీరోడ్లుగా మారి మెరిసిపోతున్నాయి. బురద రోడ్లపై ప్రయాణ కష్టాలకు మోక్షం కలిగింది.

నాడు వెలవెల.. నేడు కళకళ

- గ్రామాలకే వన్నె తెస్తున్న సచివాలయాలు
- అన్ని సేవలూ సొంతూరులోనే..
- మట్టిరోడ్ల స్థానంలో సీసీ, బీటీ రోడ్లు
- రూపురేఖలు మారిన శిథిల పాఠశాలలు
- అందుబాటులో మెరుగైన వైద్య సేవలు
- గత టీడీపీ పాలనలో అంతా దయనీయం



అధ్వానంగా దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్



ఆధునికీకరణతో సర్వాంగ సుందరంగా దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్

దేవరాపల్లి: నాడు అధ్వానంగా దర్శనమిచ్చిన ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు నేడు సర్వాంగ సుందరంగా దర్శనమిస్తున్నాయి. దేవరాపల్లి ప్రభుత్వ ఆస్పతి(పీహెచ్‌సీ)ని రూ.50 లక్షలతో ఆధునికీకరించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో అధ్వానంగా ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్‌ను రూ. 50 లక్షలతో ఆధునికీకరించారు. గిరిజన పంచాయతీలో మౌలిక సదుపాయాలు లేని చింతలపూడి ప్రాథమిక పాఠశాలను నాడు-నేడు నిధులతో కార్పొరేట్‌కు దీటుగా ప్రహరీ సహా అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దారు.

మాడుగుల రూరల్: గత టీడీపీ పాలనలో పాఠశాలల భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు శిథిలావస్థకు చేరి దర్శనమివ్వగా, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో వాటి రూపురేఖలు మారిపోయాయి. అధునాతన హంగులతో సరికొత్త భవనాలు కొలువుదీరాయి. రెండు విడతల్లో నాడు - నేడు నిధులతో ప్రతి ఎంపీపీ, యూపీ, హైస్కూల్ల భవనాలకు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో నూతన భవనాల నిర్మాణంతోపాటు ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ సదుపాయం కల్పించారు. కె.జె.పురం ఎంపీపీ పాఠశాలకు తొలి విడతలో నాడు -నేడు నుంచి మంజూరైన రూ.18 లక్షలతో తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయం, ఫర్నిచర్ వంటి సదుపాయాలు కల్పించారు. ఇదే గ్రామంలో శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం స్థానంలో గ్రామ సచివాలయాన్ని రూ.46 లక్షలతో నిర్మించారు. ఈ భవనంలో గ్రామ సచివాలయం, పంచాయతీ కార్యాలయం నిర్వహణకు అనుగుణంగా కింద భాగం, మొదటి అంతస్తు నిర్మించారు.



నాడు టీడీపీ పాలనలో కె.జె.పురంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దుస్థితి



వైఎస్సార్‌సీపీ హయాంలో నిర్మించిన గ్రామ సచివాలయం



సూర్రెడ్డిపాలెం-మేడిచర్ల మధ్య మట్టిరోడ్డు దుస్థితి



తారురోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత దృశ్యం

అధునాతనంగా తారురోడ్ల నిర్మాణం

కె.కోటపాడు: మండలంలో సూర్రెడ్డిపాలెం-మేడిచర్ల గ్రామాల మధ్య మట్టిరోడ్డు తారురోడ్డుగా రూపాంతరం చెందింది. 2019 ఎన్నికల ప్రచారానికి సూర్రెడ్డిపాలెం గ్రామానికి విచ్చేసిన ప్రస్తుత డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు తారురోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆ ప్రకారం సూర్రెడ్డిపాలెం నుంచి మేడిచర్ల మీదుగా పైడంపేట వరకూ పది కిలోమీటర్ల మేర తారురోడ్డును రూ.5.40 కోట్లతో పూర్తి చేశారు. ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పాత భవనంలో దేవరాపల్లి పీహెచ్‌సీ



నాడు-నేడులో ఆధునికీకరించడంతో కార్పొరేట్ ఆస్పత్రిని తలపిస్తున్న దేవరాపల్లి పీహెచ్‌సీ



కనీస వసతులు లేని చింతలపూడి ప్రాథమిక పాఠశాల



నాడు-నేడులో ఆధునికీకరించడంతో మారిన చింతలపూడి ప్రాథమిక పాఠశాల రూపురేఖలు

ఎన్నికలకు సర్వం సిద్ధం



చోడవరంలో ఎన్నికల సామగ్రి సరి చూసుకుంటున్న అధికారులు

- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది, సామగ్రి
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు

చోడవరం నియోజకవర్గం		
మొత్తం ఓటర్లు	:	2,15,017
మహిళలు	:	1,10, 056
పురుషులు	:	1, 04, 450
ట్రాన్స్‌జెండర్	:	7
మొత్తం పోలింగ్ కేంద్రాలు	:	243
పోలింగ్ సిబ్బంది	:	ఒకొక్క కేంద్రంలో 6 గురు చొప్పున 1400 మంది
పోలింగ్ కేంద్రాల వద్ద		
పోలీసు సిబ్బంది	:	500
లొకేషన్లు	:	150
మైక్రో అబ్జర్వర్లు	:	52
సమస్యాత్మక గ్రామాలు	:	52
రూట్లు	:	28
బస్సులు	:	58
సెక్టార్లు	:	23



పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామగ్రితో వెళుతున్న సిబ్బంది



మాడుగుల ఆర్‌సీఎం పాఠశాల ఆవరణలో ఎన్నికల సిబ్బంది సందడి

చోడవరం/రావికమతం/బుచ్చెయ్యపేట: నియోజకవర్గంలో చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలు ఉన్నాయి. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆర్వో చిన్నికృష్ణ తెలిపారు. ఈసారి రావికమతం, రోలుగుంట మండలాల్లోని 15 మైదాన గిరిజన గ్రామాల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు ఐదు మినీ బస్సులు, నాలుగు బొలేరా వాహనాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకూ మాక్ పోలింగ్, ఆ తర్వాత రెగ్యులర్ పోలింగ్ జరుగుతుందని చెప్పారు. రావికమతం మండలంలో 61 పోలింగ్ కేంద్రాల్లో 610 మంది సిబ్బందిని కేటాయించామని మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణారావు తెలిపారు. టి.అర్జాపురం, కొత్తకోట, మేడివాడలో మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు, సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేశామన్నారు. బుచ్చెయ్యపేట మండలం 35 గ్రామ పంచాయతీల్లో 63 పోలింగ్ కేంద్రాలున్నాయి. 51,687 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 10 మంది సిబ్బందిని చొప్పున 630 మందిని నియమించారు. దివ్యాంగులు ఓటు వేసేలా ర్యాంపులు ఏర్పాటుతోపాటు విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తకోట సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ డి. ఈశ్వరరావు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

మాడుగుల: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పీవోలు, ఏపీవోలు, ఇతర సిబ్బంది 512 మందిని నియమించారు. ఈవీఎంలతోపాటు ఇతర ఎన్నికల సామగ్రిని, పోలింగ్ సిబ్బందిని 47 ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో 235 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. నియోజకవర్గంలో 60 సమస్యాత్మక కేంద్రాల్లో ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశామని ఆర్వో జి.వి. సత్యవాణి తెలిపారు. నాలుగు మండలాలకు సంబంధించి 235 పోలింగ్ కేంద్రాలకు 600 మంది పోలీసు బలగాలు రంగంలోకి దిగాయన్నారు. 24 రూట్లలో 24 సెక్టారు ఆఫీసరులను ఏర్పాటు చేసి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

కె.కోటపాడు: మండలంలో 32 పంచాయతీల్లో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.ఈశ్వరమ్మ తెలిపారు. గ్రామాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల వద్దకు ఆదివారం సాయంత్రానికి ఎన్నికల సిబ్బంది చేరుకున్నారన్నారు. మండల వ్యాప్తంగా 62 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, దివ్యాంగులు, వృద్ధులు నడిచి వెళ్లేందుకు ప్రత్యేకంగా ర్యాంప్‌లు ఏర్పాటు చేశామన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో వెబ్ కెమెరా నిఘాలో పోలింగ్

దేవరాపల్లి: మండలంలో సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల సమరానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లును పక్కాగా పూర్తి చేశారు. మండలంలోని 27 పంచాయతీల్లోని 57 పోలింగ్ బూత్‌ల పరిధిలో 47,015 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 22,913 మంది, 24,101 మంది మహిళలు, థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీవో, ఏపీవో, ముగ్గురు ఓపీవోలు ఉంటారని తహసీల్దార్ జి. లక్ష్మీనారాయణ తెలిపారు. దేవరాపల్లిలో మండలంలో దేవరాపల్లి, రైవాడ, బోయిలకింతాడ, కాశీపురం, ఎం. అలమండ, ఎ. కొత్తపల్లి, వెంకటరాజుపురం, తారువ గ్రామాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలను మోహరింపు చేశారు. మండలంలో ప్రశాంతంగా పోలింగ్‌ను నిర్వహించేందుకు వంద మంది ప్రత్యేక బలగాలు, 50 పోలీస్‌లు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. దేవరాపల్లిలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలుల ధాటికి హైస్కూల్, కళాశాల ఆవరణలోని పోలింగ్ కేంద్రాల ఎదుట ఏర్పాటు చేసిన టెంట్‌లు పడిపోయాయి. మరలా అధికారులు సరిచేయించారు.



బుచ్చెయ్యపేట: ఎల్బీపురం పోలింగ్ కేంద్రంలో తగిన ఏర్పాట్లు చేసిన అధికారులు



కె.కోటపాడు: ఎన్నికలు జరగనున్న గుల్లేపల్లి పోలింగ్ కేంద్రం



దేవరాపల్లి హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్న అధికారులు



దేవరాపల్లి ప్రభుత్వ కాలేజీలోని పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన షామియానాలు

ఎన్నికల వేళ పలకరించిన వరుణుడు

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డులోని అసంగానంద ఆశ్రమం ప్రాంగణంలో నిర్మించిన మృత్యుంజయేశ్వర ఆలయ సముదాయంలో శంకర జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆదిశంకరుల విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఆధ్యాత్మిక గీతాలాపన, భజన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా శంకర జయంతి



ఆలయ ప్రాంగణంలో భజన చేస్తున్న భక్తులు

ఏయూ క్యాంపస్: జీవీఎంసీ 20వ వార్డులోని అసంగానంద ఆశ్రమం ప్రాంగణంలో నిర్మించిన మృత్యుంజయేశ్వర ఆలయ సముదాయంలో శంకర జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆదిశంకరుల విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఆధ్యాత్మిక గీతాలాపన, భజన కార్యక్రమం నిర్వహించారు.



బుచ్చెయ్యపేట: ఓటింగ్‌కు తగిన ఏర్పాట్లు చేసిన బంగారుమెట్ట పోలింగ్ కేంద్రం



ఎన్నికల సామగ్రితో పోలిగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది